# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ మంగళవారం, 25 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 207 పేజీలు 08 వెల :




## రష్యా బలగాలు వైదొలగాలి

### ఉక్రెయిన్ తీర్మానంపై ఐక్యరాజ్య సమితిలో ఓటింగ్

ఐక్యరాజ్య సమితి : ఉక్రెయిన్ నుంచి రష్యా బలగాలు తక్షణమే వైదొలగాలని కోరుతున్న తీర్మానంపై ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ఓటింగ్ జరగనుంది. అలాగే యుద్ధం త్వరగా ముగించాలంటూ అమెరికా ప్రతిపాదించిన తీర్మానంపై కూడా జనరల్ అసెంబ్లీ ఓటు వేయనుంది. ఉక్రెయిన్ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాల్సిందిగా అమెరికా ఆదివారం కోరింది. అందుకు ఉక్రెయిన్ తిరస్కరించింది. తమ ప్రతిపాదనను ఓటింగ్‌కు పెడతామని స్పష్టం చేసింది. ఈ సమస్యను త్వరగా పరిష్కరించే ఉద్దేశ్యంతో రష్యాతో అకస్మాత్తుగాట్రంప్ చర్చలు జరపడంతో అమెరికా, ఉక్రెయిన్‌ల మధ్య విభేదాలు, ఉద్రిక్తతలు తలెత్తాయి.
మాస్కోతో సంబంధాలపై ట్రంప్ ప్రభుత్వ అసాధారణ రీతిలో వైఖరిని మార్చుకోవడంతో యూరప్ కూటమితో కూడా అమెరికాక సంబంధాలు ఇబ్బందుల్లో పడ్డాయి. గత వారంలో జరిగిన ప్రాథమిక చర్చల్లో తమను, ఉక్రెయిన్‌ను బహిష్కరించారని యురోపియన్ నేతలు భావిస్తున్నారు. కాగా ఉక్రెయిన్‌పై ఐక్యరాజ్య సమితి పెట్టే తీర్మానాన్ని తాము సమర్థించేది లేదని ట్రంప్ స్పష్టం చేశారు. కాగా దీనికి పోటీగా చివరి నిముషంలో తమ స్వంత తీర్మానాన్ని ప్రతిపాదించారు. దానికి మద్దతునివ్వాలని తమ మిత్రపక్షాలను కోరుతున్నారు. భద్రతా మండలిలో కూడా తమ ప్రతిపాదనను ఓటింగ్‌కు పెట్టాలని అమెరికా భావిస్తోంది. మరికొద్ది గంటల్లో ఈ ఓటింగ్ జరుగుతుందని భావిస్తున్నారు.

# ప్రజా సంక్షేమమే మా లక్ష్యం

### :ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- ఫోన్‌ట్యాపింగ్‌లో కేసీఆర్, కేటీఆర్‌ను కాపాడుతుంది బీజేపీనే..
- రాష్ట్రానికి మోడీ ఇచ్చిందేమీ లేదు.. 8 మంది ఎంపీలు ఉండి దండగే
- ఉప ఎన్నికల కోసం బీఆర్ఎస్ కలలు
- ఫామ్‌హౌస్ నుంచి కుట్రలు
- పట్టభద్రుల ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ ఒప్పందం
- రాష్ట్రానికి నిధులు రాకుండా అడ్డుకుంటున్న కిషన్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

'ఉపఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్‌దే విజయం అని కేటీఆర్, హరీశ్‌రావు అంటున్నారు. అసలు ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు పోటీలో లేరో చెప్పాలి. ఉన్న ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉప ఎన్నికల కోసం బీఆర్ఎస్ కలలు కంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ ప్రభుత్వం కూలింది. పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయారు. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ తరఫున నిలబెట్టేందుకు అభ్యర్థులే కరువయ్యారు. అసలు మీ ఉద్దెర పంచాయితీ ఏంటీ..? ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని అంటున్నారు.. ఎవరికి ఓటు వేయాలని చెప్తారు. బీఆర్ఎస్, బీజేపీ చీకటి ఒప్పందమేంటో ప్రజలందరికీ తెలుసు.. ఫామ్‌హౌస్ నుంచి కేసీఆర్ కుట్రలకు దిగుతున్నారు..' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కరీంనగర్- ఆదిలాబాద్- నిజామా బాద్- మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం నిజామాబాద్, కరీంనగర్, మంచిర్యాలలో పర్యటించారు. ఆయా సభల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను కోరారు. 'తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంలో పట్టభద్రులు, నిరుద్యోగులు, విద్యార్థులు ముందుండి ఉద్యమాన్ని నడిపించారు. కానీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి పదేండ్ల కాలంలో వారికి చేసిందేమీ లేదు. పదేండ్ల కాలంలో వారు 50 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలే. నిరుద్యోగులంతా అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్‌లో కోచింగ్ సెంటర్ల చుట్టూ అనాథల లెక్క తిరిగారు. అయినా గత ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు వేయలే. ఒకవేళ వేసినా.. కోర్టులో వారే కేసులు పెట్టుకుంటూ ఉద్యోగాల భర్తీని అడ్డుకుంటుండే. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలం లోనే 50 వేల ఉద్యోగాలు కల్పించాం. 11 వేల టీచర్ పోస్టులు, 15 వేల పోలీస్ కొలువులు, 6 వేల వైద్య సిబ్బంది నియామకం చేపట్టాం.

మిగతా 5లో..

## కేసులను నిర్వీర్యం చేస్తున్న రేవంత్ : కిషన్‌రెడ్డి

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి



6లో..

## 101 అడుగుల నాగ కోటేశ్వర విశ్వరూప విగ్రహ ప్రారంభోత్సవం..

సురేంద్రపురి పంచముఖ హనుమదీశ్వర దేవాలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు..





6లో..

## సర్కారు వైఫల్యంతోనే ఎస్ఎల్‌బీసీ ప్రమాదం

- 8 మంది ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంటే ప్రాణాలు ముఖ్యమా? ఎన్నికల ప్రచారమా?
- ఆ ప్రాజెక్టు పనికి రాదని గతంలోనే కేసీఆర్ చెప్పిండ్రు
- చేతగాకనే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తప్పుడు కూతలు
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకొని 8 మంది కార్మికులు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంటే..ముఖ్యమంత్రి మాత్రం ఇదేమీ పట్టకుండా ఎన్నికల ప్రచారానికి పోయిండు.. రేవంత్‌రెడ్డికి కార్మికుల ప్రాణాలు ముఖ్యమా? ఎన్నికల ప్రచారా మా?' అంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు నిలదీశారు. సోమ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వ వైఫల్యంతోనే ఎస్ఎల్‌బీసీ ప్రమాదం జరిగిందని విమర్శిం చారు. బీఆర్ఎస్‌కు రాజకీయాల కంటే కార్మికుల ప్రాణాలే ముఖ్యమని, వారంతా సురక్షితంగానే పడిపోయిందని.. కేసీఆర్ ప్రభుత్వం ఇన్నాళ్లూ నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ ఘటన జరిగిందని మంత్రులు చెప్పడం విడ్డూరంగా ఉన్నదని ఆక్షేపించారు.

## ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న హైటెన్షన్

- టన్నెల్‌లో స్లీపర్ డాగ్‌ల సేవలు.. రంగంలోకి ర్యాట్ హెూల్‌మైనర్స్
- సిబ్బందిని రక్షించేందుకు తీవ్ర ప్రయత్నాలు
- తోడిన కొద్దీ వస్తున్న ఊట
- సొరంగంలోకి నేవీ, ఆర్మీ, హైడ్రా టీమ్‌లు
- ప్రమాదంపై కేటీఆర్ చిల్లర మాటలు మానుకోవాలి : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఆధునిక టెక్నాలజీతో టన్నెల్‌లో ఇరుక్కున్న నలుగురు కార్మికులు, ఇద్దరు సైడ్ ఇంజినీర్లు, ఇద్దరు ఆపరేటర్లను కాపాడటానికి ప్రయత్నం చేస్తున్నాం.. తోడిన కొద్దీ ఊట నీరు, ఒండ్రు మట్టి రావడంతో సహాయక చర్యలకు ఆటంకంగా మారింది. ప్రాణాలను ఫణంగా పెట్టి రక్షణ సిబ్బంది టన్నెల్‌లో సహాయక చర్యలు తీసుకుంటున్నారు" అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జానారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయధీర్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి ఆయన టన్నెల్ ప్రమాద తీవ్రతను పరిశీలించారు. అధికారులు, సాంకేతిక సిబ్బందితో సుదీర్ఘంగా సమీక్షించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటికి తీసేందుకు కేంద్ర, రాష్ట్ర విపత్తు బృందాలతో పాటు నేవీ, ఆర్మీ, సింగరేణి, కేంద్ర ప్రభుత్వ రహదారుల విభాగం జేపీ నవయుగాకు చెందిన ఉన్నతాధికారుల బృందం ఇప్పటి వరకు ఏడు సార్లు టన్నెల్‌లో పరిశీలించింది. అక్కడ హైటెన్షన్ నెలకొంది. వారి వెంట 584 మంది నిపుణులైన సిబ్బంది ఉన్నారు. ఉత్తరాఖండ్‌లో జరిగిన విపత్తులో ఈ బృందాలు సమర్థవంతంగా పనిచేశాయి. 14 మందితో కూడిన ర్యాట్ మైనర్స్‌ను

మిగతా 6లో..

TIMES OF VARTHA (25-02-2025)MA_times of varha main (13-2).qxd 2/25/2025 5:47 AM Page 2

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

మంగళవారం,
25-02-2025


## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన బిజెపి నాయకుడు శ్రీనివాస్ గార్గే



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
భారతీయ జనతా పార్టీ బాన్సువాడ నియోజకవర్గం ఓబీసీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గార్గే ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని గ్రంథాలయము మరియు ప్రైవేట్ కళాశాలల గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి శ్రీనివాస్ మాట్లాడుతూ మా అభ్యర్థి గెలిచిన వెంటనే ప్రభుత్వము ఇవ్వాల్సిన 7500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. అదేవిధంగా నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ క్లాసెస్ ,యూపీఎస్సీ గ్రూప్ వన్ బ్యాకింగ్ లాంటి పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని, ఏఐ అప్ ద్వారా ఇంటి వద్దనే కోచింగ్ తీసుకునే వసతిని కల్పిస్తామని అన్నారు. అదేవిధంగా సెంట్రల్ నిధులతో క్రీడా ప్రాంగణాల అభివృద్ధి , యువకుల ఆట ఆరోగ్యంతో కూడిన మంచి వెసులుబాటుని కల్పిస్తామని అన్నారు. 317 జీవో బాధితులైన మా ఉపాధ్యాయులకు అండగా నిలుస్తామని అన్నారు. ఉద్యోగుల పెండింగ్ బకాయిలు చెల్లించే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. లైబ్రరీలకు సొంత భవనాలు , లైబ్రరీల అభివృద్ధి కొరకు అన్ని వసతులు కల్పించడం కొరకు అవసరమైన చర్యలని తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు మాజీ ఎంపిటిసి దావుగారి డాక్కయ్య, అర్సపల్లి సాయి రెడ్డి, చీకట్ల రాజు, రాజాసింగ్, వినోద్, విశాల్, అజయ్‌లు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న
# ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

- ట్యాగ్ లైన్‌కు తోకలు తగిలించి లక్షల్లో ఫీజులు వసూలు
- అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధన
- ఫీజులు ఫుల్.. సౌకర్యాలు నిల్..
- ఫీజులు ముక్కుపిండి వసూలు చేస్తున్న యాజమాన్యాలు
- కళ్ళు మూసుకున్న విద్యాశాఖ, పట్టించుకోని ప్రభుత్వం
- నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి
- పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి జి. సురేష్

**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్**



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్ లు చేస్తూ అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి జి. సురేష్ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత .పీ డి.ఎస్.యు కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యా శాఖ అధికారి రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి జి. సురేష్ మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా విద్యా పూర్తిగా వ్యాపారమయమైంది. గల్లి, గల్లికి మోడల్ స్కూల్స్, ఈ టెక్నో , ఫౌండేషన్, ఈ-టెక్నో, డిజీ, మెడిసిన్,ఐఐటి ఫౌండేషన్, సివిల్స్ లాంటి తోక పేర్లు తగిలించుకొని యదేచ్ఛగా లక్షల్లో ఫీజులు వసూళ్లకు పాల్పడుతుంటే సంబంధిత విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ఒకే పాఠశాల పేరుతో సబ్ క్యాంపస్ లను కనీస వసతులు లేకుండానే పాఠశాలలను ప్రారంభిస్తున్నారు. ఉపాధ్యాయ అర్హత లు లేకుండానే టీచర్లుగా నియమించుకుంటున్నారు. రేకుల షెడ్ల నుండి మొదలుకొని, అప్ స్టేర్ బిల్డింగ్ లలో తరగతి గదులను నిర్వహిస్తున్నారు. ఈ రెండు విద్యా నియమాలకు విరుద్ధమైనవి. విద్యార్థులకు ప్రమాద కరమైనవి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా త్రాగడానికి నీరు, వాష్ రూమ్స్, తరగతి గదులలో ఫ్యాన్లు, వెలుతురు లేకుండానే చీకటి గదుల్లో వేలాది మంది విద్యార్థులను విద్యాసంస్థల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాల పట్ల నిర్లక్ష్యాన్ని వహిస్తూ నాసి రకమైన విద్యని అందిస్తూ వేలల్లో , లక్షల్లో ఫీజులను విపరీతంగా దండుకుంటున్నారు. మరో పక్క విద్యా సంవత్సరం ముగించక ముందే పాఠశాలు, చట్ట విరుద్ధంగా కరపత్రాలు, బ్యానర్లు, యాడ్స్ తో ప్రచారం చేస్తూ టీచర్స్ ని,కొంతమంది పిఆర్వో లను ఏర్పాటు చేసుకొని అడ్మిషన్ క్యాంపియన్ చేయాలంటూ పం పిస్తున్నారు. దీనిని పిడియస్‌యూ విద్యార్థి సంఘంగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. తక్షణమే విద్యాశాఖ అధికారులు ,పేరెంట్స్ ప్రమేయంతో ఫీజులు నిర్దేశించాలని, ప్రతి ప్రైవేట్,కార్పొరేట్ పాటశాలల్లో పేరెంట్స్ కమిటీ లు నియమించాలని, ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న పాఠశాల చర్యలు తీసుకోవాలని పి డి యస్ యూ గా విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు రాందాస్, జిల్లా నాయకులు సతీష్, రాకేష్, బాబు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలు పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని
## జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేత

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని బిక్కనూర్ మండలం జంగంపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న పేద ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని పోడు చేసుకుంటున్నా పోడు రైతులకు అక్కుపత్రాలు కల్పించాలని కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కుతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రావు , రాష్ట్ర సహాయ కార్యదర్శి పద్మ, జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సనుకులంగా స్పందించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పది రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆర్.వెంకట్ రాములు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో మూడు సంవత్సరాలుగా నివాసం ఉంటున్న జంగంపల్లి గ్రామస్తులకు వెంటనే కరెంటు మీటర్లు మంజూరు చేసి మిషన్ భగీరథ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు జిల్లాలో పోడుచేసుకుంటున్న పోడు రైతులందరికీ వెంటనే హక్కుపత్రాలు ఇవ్వాలని ప్రభుత్వం స్పందించాలన్నారు. భూపోరాటంలో పాల్గొన్న కొంతమందికి కులాల పేరుతో జర్మనాలు విధిస్తున్న వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటి నమోదు చేయాలన్నారు .చల్లపల్లి గ్రామం మల్లేశ్వర జయం కాలనీకి స్వయాన ముఖ్యమంత్రి తమ్ముడు ఎన్నికల సమయంలో జగన్ రెడ్డి వచ్చి హామీ ఇవ్వడం జరిగిందన్నారు . హామీని నిలబెట్టుకోవాలన్నారు. అధికారులు స్పందించకపోతే ఎక్కడికక్కడ కార్యాలయాలను దిగ్బంధిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పద్మ జిల్, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి నర్సింలు, జిల్లా అధ్యక్షులు వెంకట్ భాస్కర్, లిబియా బాబ్జాన్, నరసవ్వ, శ్యామల పాల్గొన్నారు.

## బాన్సువాడ మోచికుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా రోహిదాస్ మహారాజ్ జయంతి



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ రెవిన్యూ డివిజన్ కేంద్రంలో సోమవారం బాన్సువాడ మోచి కుల సంఘం వారి ఆధ్వర్యంలో వారి కుల గురువు శ్రీ సంత్ శిరోమణి జగద్గురు రోహిదాస్ మహారాజ్ జయంతి వేడుకలను మోచి కుల సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలవేసి,ప్రత్యేక పూజలు చేసి,ధూప,దీప,నైవేద్యాలు సమర్పించి,హారతులు ఇచ్చారు. అనంతరం ఆయన సమాజానికి,మోచి కుల సంఘం అభివృద్ధికి,ఆధ్యాత్మిక చింతన అభివృద్ధికి ,చేసిన సేవలు గురించి కొనియాడారు.నేటితరం ఆయన చేసిన సేవలను గుర్తించుకొని ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు.అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ మహోత్సవం చేపట్టారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ మోచి అధ్యక్షుడు గంగారం, కార్యదర్శి గంగారాం,కోశాధికారి బలరాం,తో పాటు కుల సంఘం సభ్యులు మోచి గణేష్ ,మోహన్, గంగాధర్,శంకర్, తోపాటు కుల సంఘం సభ్యులు, సహా కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో హాజరై రోహిదాస్ మహారాజ్ జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

## బరంగ్ ఏడి గీలో బిజెపి నాయకులు ఎమ్మెల్సీ ప్రచారం



**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**
బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం బరంగే ఏడ్గి గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి గెలుపు కోసం సోమవారం ప్రచారం చేయడం జరిగింది. బిజెపి మండల అధ్యక్షులు నాగేళ్ల సాయి కిరణ్, బిజెపి సీనియర్ నాయకులు లక్కపల్లి పోం చూగోండ, బసవయ్య, బస్వరాజు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## "మహాశివరాత్రి పురస్కరించుకొని 'కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సన్నాహక సమావేశం'

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆదేశానుసారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఆసౌకార్యాలు కలగకుండా వైద్య పరంగా తీసుకోవలసిన ముందు జాగ్రత్తల గురించి కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య వైద్యాదికారులతో, సిబ్బందితో ప్రోగ్రాం అధికారులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పక్షాన నాలుగు ప్రదేశాలలో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అవి కురివి వీరభద్ర స్వామి ఆలయము ఎగ్జిట్ గేటు వద్ద ప్రధాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందనీ అంతేకాకుండా కళ్యాణ మండపము ఉపకేంద్రము, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అంతేకాకుండా ప్రతీ ప్రథమ చికిత్స కేంద్రాలలో ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఒక టీం రాత్రి 8 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 8 గంటల వరకు ఇంకొక టీం రెండు విడతలుగా 64 మంది సిబ్బందికి డ్యూటీలు వేయడం జరిగిందని వీటి పర్యవేక్షణకై ప్రోగ్రాం అధికారులను క్యాంప్ ఇంచార్జ్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వీరాజిత, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సిహెచ్ ఓ శ్రీహరి, ఎంపిహెచ్ ఈ ఓ ఎండి గౌస్, పిడిఎంవోలు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సభకు హాజరైన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్- కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లాకు విచ్చేసి భూమారెడ్డి కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సైతం పాల్గొని ముఖ్యమంత్రికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, నిరుద్యోగుల పట్ల వారి నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ నుండి ఎనిమిది మంది ఎంపీలను ఇచ్చినా సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు కేటాయించిన నిధులు శూన్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణకు కేంద్రం నుండి రావాల్సిన నిధులు కేటాయింపులు రాకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్నాడని నిప్పులు చెరిగారు.అధికారంలోకి వచ్చిన పదిహేను నెలల్లోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ, పలు నోటిఫికేషన్స్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి పట్టభద్రులు అండగా నిలవాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి "అల్ఫోర్స్" వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణరావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి , ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు , నిజామాబాదు రూరల్ శాసనసభ్యులు భూపతి రెడ్డి ఉమ్మడి జిల్లాలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పట్టభద్రులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించండి
### నిజామబాద్ జిల్లాకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**




నిజామాబాద్ జిల్లాకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ప్రశ్నించే పీ.డీ.ఎస్.యూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. నరేందర్, డాక్టర్ కర్క గణేష్, జిల్లా కోశాధికారి నిఖిల్, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఆర్మూర్ ఏరియా సబ్ డివిజన్ కార్యదర్శి కిషన్ లను ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా పి.వై.ఎల్ నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సమయంలో నిజామాబాద్ జిల్లాకు విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటివరకు నిజామబాద్ జిల్లాకు సంబంధించిన విద్యారంగ సమస్య పరిష్కారం మాత్రం ఇప్పటికీ నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిజామాబాద్ జిల్లాకు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాలను మంజూరు చేసి నిజామాబాద్ ను విద్యా హబ్‌గా మారుస్తామని హామీ ఇచ్చారన్నారు. నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ చెందిన పిసిసి అధ్యక్షులు, పార్టీ సలహాదారులు, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ జిల్లా విద్యార్థుల ఆకాంక్షలను నెరవేర్చడంలో మాత్రం నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. స్వయాన ముఖ్య మంత్రి విద్యాశాఖ సంబంధించిన అధికారాలు చూస్తున్నా గానీ ఇప్పటివరకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు, మెస్ బకాయలు చెల్లించకపోవడం, విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోవడం సిగ్గుచేటున్నారు. నిరుద్యోగ యువకుల సమస్యలు పరిష్కరించకుండా, ఉద్యోగాలు భర్తీ చేయకుండా ఇటువంటి అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు.

# పట్టభద్రులు కోరుకునేది ఉద్యోగాలు..అవి పూర్తి స్థాయిలో నెరవేరుస్తాం

### పదేళ్లలో ఏం చేశారో చెప్పి ఓట్లు అడగండి
### ప్రతిపక్షాలకు టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సవాల్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




ఎన్నో ఉన్నత విద్యలను అభ్యసించిన పట్టభద్రులు కోరుకునేది మంచి ఉద్యోగాలు సాధించడం కోసమేనని, ఆ కలను ఎట్టి పరిస్థితుల్లోనూ నెరవేరుస్తామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని భూమా రెడ్డి కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనతి కాలంలోనే ఉద్యోగ నియామకాలు, పదోన్నతులు కల్పించిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో లక్ష కానీ, రెండు లక్షల గాని ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని ఆయన చెప్పారు. ఇకపోతే గత పది సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం ఏం చేశారో చెప్పి అప్పుడే ఓట్లు అడగాలని సూచించారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం విషయానికి వస్తే ఉన్న ఉద్యోగాలను పీకేయడమే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసిన దుస్థితి తెలంగాణ రాష్ట్ర ప్రజలు చవిచూసారని ఆయన గుర్తు చేశారు. ఇక మోడీ ప్రభుత్వం అంబానీ ఆదానీలను మేపుతున్నారని ఆయన మండిపడ్డారు. నిజామాబాద్ జిల్లాలో ఐటీ టవర్ ఉంది కానీ అందులో ఏమీ లేని శూన్యం గా దర్శనమిస్తుందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఐటీ రంగాన్ని తీర్చిదిద్ది నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి అంతా కాంగ్రెస్ పాలనలోనే జరిగిందని షుగర్ ఫ్యాక్టరీ ప్రాజెక్టులు తెలంగాణ యూనివర్సిటీ ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చిందని ఆయన స్పష్టం చేశారు.ఈ నాలుగు ఉమ్మడి జిల్లాలలో విద్యారంగ సమస్యల పరిష్కారంతోపాటు అభివృద్ధి పథంలో నడిపించాలంటే కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ప్రాధాన్యతను ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 25-02-2025
3

# నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధికంగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీఎస్ యుటిఎఫ్ ,టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పారుపల్లి. నాగేశ్వరరావు, తేజావత్. వెంగళరావు కోరారు. నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లని, ఇంకెవరు గెలిచినా వారు వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదు లేనని, అప్పుడు ఓటర్ ఓడిపోతారన్నారు. సోమవారం నాడు నాగులవంచలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజకీయ, అవకాశవాద అభ్యర్థుల పట్ల, అవి నీతిపరుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. నర్సిరెడ్డి మాత్ర మే గత ఆరేళ్ళుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారన్నారు.

నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, నర్సిరెడ్డి చొరవతోనే టెట్ వివాదం పరిష్కారమైం దని, వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వచ్చాయని అన్నారు. తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని తెలియజేశారు. మోడల్ స్కూల్స్, గురుకులాలు, కెజిబివిలకు నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని, రెండేళ్ళుగా ఇ-కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులను, రిటైరైన ఉద్యోగుల బిల్లులను చెల్లించాలనిడిమాండ్ చేశారు. సర్వీసు నిబంధనలు రూపొందించి డిఈఓ, డిప్యూటీ ఇఓ, ఎంఈఓ, డైట్, బిఈడి కళాశాల అధ్యాపకుల పదోన్నతులు చేపట్టాలని, గురుకులాల పనివేళలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని, కెజిబివి ఉద్యోగులకు పేస్కేలు ఇవ్వాలని, కేర్ టేకర్లను నియమించాలని, 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి నెల్లూరి వీరబాబు, మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి. శ్రీనివాస రావు, యు. నాగేశ్వరరావు, వలపర్ల కృష్ణ ు పాల్గొన్నారు.

## పిట్లం పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. ఈ సందర్భంగా సోమవారం పిట్లంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు సౌకర్యాలు కల్పించాలని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారుల కు ఆదేశించారు పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు పట్టభద్రులు ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రతి పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వేణు గోపాల్, గిర్దావర్ శీతల్ పాల్గొన్నారు.

## సమాజంలో మహిళలకు సమాన హక్కులు..





టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

సమాజంలో మహిళలకు పురుషులతో సమానంగా హక్కులు ఉన్నాయని మహిళా సంక్షేమ శాఖ అధికారులు పేర్కొన్నారు. బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు.బాల్య వివాహాల వల్ల కలిగే అనార్థాలపై అవగాహన కల్పించారు. వివిధ రకాల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మరియమ్మ, ప్రిన్సిపాల్ సబితా రాణి,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు ,పాల్గొన్నారు.

## శ్రీ సోమలింగేశ్వర ఆలయానికి హిందూ టెంపుల్స్ బెల్ అలారం అందించిన తిప్పని గణేష్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణానికి అతి సమీపంలో ఉన్న శ్రీ సోమలింగేశ్వర దేవాలయంలో దుర్కి గ్రామానికి చెందిన .కీర్తిశేషులు తిప్పని నాగభూషణం కుమారుడు తిప్పని గణేష్ హిందూ టెంపుల్స్ బెల్ అల్లారం టైంయింగ్ సోమవారం దేవాలయం కి ఇవ్వడం జరిగింది. తిప్పని గణేష్ కుటుంబ సభ్యులను ఆయురు ఆ రోగ్యాలతోఉంచాలనిమనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పోచారం శంభు రెడ్డి తో పాటు కొన్యాల శ్రీనివాస్ రెడ్డి, తిప్పని గణేష్, తదితరులు, పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య...





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని బాపూనగర్ గ్రామానికి చెందిన కట్కూరి రాములు (40) అనే వ్యక్తి అశోక్ సాగర్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలిలా ఉన్నాయి. ఎడపల్లి మండలంలోని బాపూనగర్ గ్రామానికి చెందిన కట్కూరి రాములు (40) అనే వ్యక్తి కుటుంబంలో ఏర్పడ్డ ఆర్థిక ఇబ్బందులు తాళలేక శనివారం రాత్రి ఇంటి నుండి బయటకువెళ్ళి ఇంటికి తిరిగి రాలేదు.దీంతో కుటుంబ సభ్యులు రాములు కనబడడంలేదని ఆదివారం ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు.రాములు కోసం గాలిస్తున్న తరుణంలో ఆదివారం జానకంపేట్ గ్రామ సమీపంలోని అశోక్ సాగర్ లో మృతదేహం వుండడాన్ని గమనించిన స్థానికులు ఎడపల్లి పోలీసులకు సమాచారం అందించారు.మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు బాపూనగర్ గ్రామానికి చెందిన రాములుగా గుర్తించారు.ఈ విషయమై ఎడపల్లి పోలీసులు కుటుంబసభ్యులకు సమాచారం అందించారు.మృతుని బార్య నాగజ్యోతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని చెరువునుండి బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించిన్నట్లు ఎస్సై వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు.మృ తుడికి ముగ్గురు పిల్లలు ఉన్నారు.గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# రేవంత్ రెడ్డి సిద్దుల గుట్ట సాక్షిగా ఇచ్చిన హామీలు ఏమైనాయి..?

### సీఎంను ప్రశ్నించిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

### ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రీజనల్ లైబ్రరీలో ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దుల గుట్ట సాక్షిగా ఇచ్చిన హామీలు ఏమైనాయని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ప్రశ్నించారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా చంద్రశేఖర్ కాలనీలోని రీజినల్ లైబ్రరీలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాదు జిల్లాకు ఏ మొఖం పెట్టుకొని వస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. జాబ్ క్యాలం డర్ ద్వారా ప్రభుత్వం ఇస్తానన్న 2 లక్షల ఉద్యోగాలలో నిజా మాబాదు యువతకు ఎన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిం చారో సమాధానం చెప్పాలన్నారు. నిరుద్యోగులకు ఎంత మంది కి 4వేల భృతి ఇచ్చారో, ఎంత మంది నిజామాబాదు ఆడపడు చులకు 2500లు ఇచ్చారో ఎంత మంది 18 సంవత్సరాలు నిండిన ఆడబిడ్డలకు ఎలక్ట్రికల్ స్కూటీలు ఎన్ని ఇచ్చారో రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. 6 వేల కోట్ల ఫీ రియంబర్స్మెంట్ బకాయి కారణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువులకు దూరం అయ్యే దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో హిందూ దేవుళ్ళపైన ప్రమాణాలు చేసి ఇచ్చిన హామీల ను ఏ గంగలో కలిపారని ప్రశ్నించారు. సిద్దుల గుట్ట మీద ఒట్టు పెట్టి ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చకుండా ఏ మొఖం పెట్టుకొని నిజామాబాదుకు ఓటు అడగటానికి వచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్రసాధనకు అమరులైన ఉమ్మడి నిజామాబాదు జిల్లా ఎన్ని అమరుల కుటుంబాలకు 25 వేలు, ఉపాధి అవకాశాలు కల్పించారో, ఎంత మంది నిజామాబాదు జర్నలిస్ట్ సోదరులకు ఇందిరమ్మ ఇండ్లు, వారి సంక్షేమనికి ఎన్ని నిధులు కేటాయించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల తరుపున మండలిలో ప్రశ్నించే గొంతు వినపడాలంటే బిజెపి బలపరిచిన పట్టభద్రుల అభ్యర్థిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, మండల అధ్యక్షుడు ఆనంద్ రావు, బీజేపీ నాయకులు వినోద్, మాస్టర్ శంకర్, గంగాధర్, మఠం పవన్, ఆనంద్, సాయి ప్రవీణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకునేలా వెసులుబాటు కల్పించాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఈ నెల 27న నిజామాబాద్, కరీంనగర్,మెదక్,ఆదిలాబాద్ పూర్వ జిల్లాలతో కూడిన కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రైవేట్ సంస్థలలో పని చేస్తున్న వారికి సంబంధిత యాజమాన్యాలు వెసులుబాటు కల్పించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం ఒక ప్రకటనలో సూచించారు.ఈ నెల 27న (గురువారం) ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎమ్మెల్సీ పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు.జిల్లాలోని వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు,ఇతర అన్నిసంస్థల యాజమాన్యాలు,నిర్వాహకులు తమ సంస్థలలో పని చేసే పట్టభద్రుల నియోజకవర్గాలలో ఓటర్లుగా నమోదైన ఉద్యోగులు, కార్మికులకు ఓటు హక్కు వినియోగించుకునేలా సౌకర్యాలను కల్పించాలని అన్నారు.పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగి ఉన్న వారు నిర్ణీత సమయంలోపు ఓటు వేసేందుకు వీలుగా వారికి విధులకు ఆలస్యంగా హాజరు కావడానికి అనుమతించడం, షిఫ్ట్‌ల సర్దుబాటు,తక్కువ పని గంటలు కేటాయించడం వంటి వెసులుబాటు కల్పించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు.

## తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన

### కాంగ్రెస్ పార్టీ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ,ఆర్థిక ,విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకులు(పి ఏ)ఈరోజు ఉదయం తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు గుండెపోటుతో మరణించిన వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించిన చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, జోన్ ఇన్చార్జులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు నివాళులు అర్పించారు.

## ఉద్యోగులు ఉపాధ్యాయులు కాంగ్రెస్ పాలనపై సంతృప్తి

### ప్రభుత్వానికి పట్టభద్రులకు వారధిగా ఉంటా

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

గత పది సంవత్సరాలతో పోలిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ఉపాధ్యాయ ఉద్యోగులు పూర్తిస్థాయిలో సంతృప్తికరంగా ఉన్నారని, పట్టభద్రులు ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ప్రభుత్వానికి పట్టభద్రులకు మధ్య ఒక వారధిగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని భూమా రెడ్డి కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియకు ఐదు నెలల ముందు గానే తాను ప్రచారం ప్రారంభించానని తెలిపారు. ఎక్కడికి వెళ్లినా ఉద్యోగులు, ఉపాధ్యాయులు రేవంత్ రెడ్డి పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన చెప్పారు. గత ప్రభుత్వాలు తమను పట్టించుకున్న దాఖలాలు లేవని, సుమారు ఐదేళ్ల తర్వాత తాము బదిలీలు, ప్రమోషన్లకు నోచుకున్నామని ఉపాధ్యాయ ఉద్యోగులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆయన వివరించారు. ఇదిలా ఉండగా పది రోజుల క్రితమే 2008 డీఎస్సీ నియామకాలు జాబ్ క్యాలెండర్ పై నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. జిల్లాలోని తెలంగాణ యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నట్లు ఆయన వెల్లడించారు. అదేవిధంగా ఉర్దూ కళాశాల భవన నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో కళాశాలను అందుబాటులోకి మార్చాలని ఆయన కోరారు. అదేవిధంగా స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని నరేందర్ రెడ్డి మాటిచ్చారు. ఈ పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యతన గెలిపించాలని పట్టభద్రులను ఆయన కోరారు.

## వినతి పత్రం అందించిన ప్రొద్దుటూరు ప్రజలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



రావినూతల గ్రామం నుంచి ప్రొద్దుటూరు గ్రామం వరకు ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఈ ఆర్ అండ్ బి రహదారి ప్రొద్దుటూరు గ్రామం మధ్యలో నుంచి వెళ్తుంది.ఈ రహదారి వెడల్పును 50 అడుగులకు పెంచడం వలన ప్రొద్దుటూరు గ్రామంలో రోడ్డు వెంబడి ఉన్న సామాన్య మధ్యతర గతి పేదవారి 139 గృహాలు బావులు చాలావరకు పోతున్నాయి. దీనివలన గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది ఈ రహదారి వెడల్పును 50 అడుగుల నుంచి 28 అడుగులకు తగ్గించాలి అని రోడ్డు విస్తరణలో గృహాలు కోల్పోతున్న గ్రామ ప్రజలకు నష్టపరిహారం ఇప్పించాలని, రావినూతల గ్రామం నుంచి మొదలు పెట్టాల్సిన రహదారిని ప్రొద్దుటూరు గ్రామం నుంచి మొదలుపెట్టడం ఏంటని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఈ సమస్య గురించి ప్రొద్దుటూరు గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ ని ఆర్ అండ్ బిఎస్ సిని కలిసి వినతి పత్రం అందించడం జరిగినది. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రొద్దుటూరు గ్రామం మధ్యలో నుంచి వెళ్తున్న ఆర్ అండ్ బి రోడ్డు వెడల్పును తగ్గించడానికి కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చినారు.

TIMES OF VARTHA (25-02-2025)MA_times of varha main (13-2).qxd 2/25/2025 5:47 AM Page 4



# ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు



అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం తన చాంబర్ లో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మార్చి నెల 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. అదే విధంగా పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతాయని వివరించారు. ఇంటర్ పరీక్షలకు 36,222 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 57 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. అదేవిధంగా పదవ తరగతి పరీక్షలకు 22,915 మంది విద్యార్థులకు గాను 141 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో ఎస్.ఈ రవీందర్ కు సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేర్చాలన్నారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. సమీక్షా సమావేశంలో జెడ్పి సీఈఓ సాయాగౌడ్, డీఐఈఓ రవికుమార్, జిల్లా విద్యాశాఖ పరీక్షల విభాగం సహాయ కమిషనర్ విజయ భాస్కర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల గొంతుకను గెలిపించండి

ధర్మ సమాజ్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మంద జ్యోతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అణగారిన వర్గాల బిడ్డగా ఉమ్మడి మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, వెనుక బడిన జాతుల ఉన్నతి కోసం ఉద్యమిస్తున్నానని, పట్టభద్రులు తమ ప్రథమ ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ధర్మ సమాజ్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మంద జ్యోతి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో వేల కొట్లున్న అగ్రవర్ణాలు పోటీ చేస్తున్నాయని, కాంగ్రెస్, బిజెపి లాంటి పార్టీలు వేల కోట్లు ఉన్న నాయకులకు ప్రాధాన్యత కల్పించాలని, వారి వల్ల సమాజానికి మేలు జరగదన్నారు. ప్రజాస్వామికంగా పీడిత బాధ్యత వర్గాలకు న్యాయం జరగాలంటే అనగారిన వర్గాల ప్రాతినిథ్యం కావాలని పేర్కొన్నారు. వైద్య వృత్తిలో ఎంతో సేవలందించిన, పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ పోరాటం చేస్తున్న నాకు మరింతగా మద్దతుగా నిలిచి గెలిపించాల్సిందిగా వేడుకున్నారు. విద్య, వైద్యం నాణ్యతలేమిటో ప్రజలు మరింత పేదరికం బారిన పడుతున్నారని, అగ్రకులాలకు ఓటు అమ్ముడు పోకుండా ఓటు చైతన్యంతో పట్టబద్రులు విద్యావంతులు మేధావులు ఆలోచించి ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో సీరియల్ నెంబర్ 9ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. మీ ఓటు ద్వారా మద్దతు పలకాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అగ్రకుల పేదలు చైతన్యవంతంగా ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్, బార్ అసోసియేషన్ సభ్యులను కలిసి కోర్టును అభ్యర్థించారు. అనంతరం జిల్లా కేంద్ర లైబ్రరీలో విద్యావంతులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అంబేద్కర్ సంఘాల జేఏసీ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సుమన్, ప్రేమ్, జిల్లా అధ్యక్షుడు మహిపాల్ మహారాజ్, మురళి, మండలాల అధ్యక్షులు ఉమేష్, నిశాంత్, గంగాధర్, మహేష్, కిషన్, ముఖ్య నాయకులు అన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించండి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



హైదరాబాద్ కరీంనగర్ మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంచనకోట రాధాకృష్ణ న్ గౌడ్ గ్రామానికి చెందిన వట్టభద్రులను కోరారు. ఈనెల 27వ తేదీన జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ల్లో తమ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మీఅమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పట్ట భద్రులను కోరారు. బోధన్ నియోజకవర్గ శాసన సభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి సైతం ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎమ్మెల్సీ పోటీ రంగంలో ఉన్న నరేందర్ రెడ్డికే, పట్టబద్రులు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన సైతం కోరుతున్నారన్నారు. అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డితో పాటు ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజయ్ గౌడ్, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషోర్, మైనార్టీ నాయకుడు తహెర్, సాయగౌడ్,నాయకులు తదితరులు ఉన్నారు.

## పాతర్లపాడు అంబేద్కర్ నగర్ అంగన్వాడికి వితరణ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



పాతర్లపాడుగ్రామంలో అంగన్వాడి సెంటర్ కు సంబంధించి అంగన్వాడి కేంద్రంలో రానున్న వేసవికాలం సమయంలో దృష్టిలో ఉంచుకొని అంగన్వాడీ లో చదువుకుంటున్న పిల్లలను దృష్టిలో ఉంచుకొని ఆ గ్రామానికి సంబంధించిన ఆర్ఎంపీ డాక్టర్ ఓబీనబోయిన అచ్చయ్య ఫ్యాను కూలింగ్ వాటర్ క్యాన్ మరియు చాపలు సహాయం చేయడం జరిగినది . ఈ కార్యక్రమం లో పాతర్లపడు ప్రజలు దారేల్లి రమేష్,పంగ గోపులు,ఉసికల నారాయణ, అంగన్వాడి టీచర్, అంగన్వాడి ఆయాలు,పొట్ట చంద్రం,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పన్నుల చెల్లింపులో ప్రజలు సహకరించాలి



ఎంపీఓ మన్మోహన్ శాస్త్రీ..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఆర్థిక సంవత్సరం ముగింపులో బకాయి ఉన్న ఇంటి పన్నులను గ్రామస్తులు వెంటనే చెల్లించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఎంపీఓ మన్మోహన్ శాస్త్రి పేర్కొన్నారు. ఈ మేరకు ఎడపల్లి మండల కేంద్రంతో పాటు నెహ్రూనగర్ గ్రామాలలో పన్నుల వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఎడపల్లి మండలంలోని 17గ్రామ పంచాయతీలలో 93లక్షల పన్నుల బకాయి ఉన్నట్లు ఎంపీఓ తెలిపారు. ఈ సందర్భంగా శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అలాగే ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో గ్రామాల్లో ఉన్న ఇంటి పన్ను బకాయిలను చెల్లించేందుకు గ్రామ ప్రజలు ముందుకు రావాలని సూచించారు వివిధ గ్రామాలలో బకాయి ఉన్న పన్నుల వసూలుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు టాక్స్ డిమాండ్ ప్రకారము ప్రజలు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరిం చాలన్నారు. ప్రతి గ్రామంలో 100% పన్నుల వసూళ్లు పూర్తిచేసే లక్ష్యంగా సెక్రెటరీలు ఎంపీఓ ప్రత్యేక డ్రైవ్ను నిర్వహిస్తున్నారని ఈ క్రమంలో ఎడపల్లి మండలంలో 100% పన్నుల వసూళ్ల లక్ష్యాన్ని పూర్తి చేయాలని, అలాగే కొద్ది రోజుల్లో మరో కొన్ని గ్రామాలు శాతం లక్ష్యాన్ని పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 31లోగా ఎడపల్లి మండలంలోని 17గ్రామాల్లో 100% పన్నుల వసూళ్ల లక్ష్యంగా కార్యదర్శులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీలు,కారోబార్లు, జిపిసిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలి

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 28 వరకు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. వారోత్సవాలను పురస్కరించుకుని లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రూపొందించిన గోడప్రతులను సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్థిక అక్షరాస్యత కింద జిల్లాలో చేపట్టే కార్యక్రమాల గురించి అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించాలాన్నారు. ప్రధానంగా పొదుపు పై విద్యార్థులకు వ్యాస రచన పోటీలను ఏర్పాటు చేయాలని, అవగాహన ర్యాలీలు, వినియోగదారులతో ఆర్థిక అక్షరాస్యత సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, నాబార్డు డీడీఎం ప్రవీణ్, మెప్మా పీ.డీ రాజేందర్, అభిజిత్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ తలసేమియా ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం

వివరాల కోసం 08462 - 222002 నంబర్ ను సంప్రదించాలి

వివరాలు వెల్లడించిన రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఆంజనేయులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాదులో తలసీమియా ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభమైనట్లు చైర్మన్ తెలిపారు. ఈ తలసేమియా వ్యాధి రక్త మార్పిడికి రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రక్త మార్పిడి, ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని, అందుకు పేషంట్స్ అయిదు సంవత్సరాలు వయసు దాటినవారికి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, అయిదు సంవత్సరాల వయసు లోపు ఉంటె వాళ్ళ పేరెంట్స్ రేషన్ కార్డు, వారి ఆధార్ కార్డు తప్పనిసరి ఉండాలన్నారు. పేషెంట్స్ ఒకరోజు ముందు ఫోన్ చేసి బుకింగ్ చేసుకోవాలసీ ఉంటుందన్నారు. ప్రస్తుతం మంగళ, గురు, శని వారాల్లో రక్త మార్పిడి ఉంటుందని, తదుపరి సంఖ్య పెరిగినప్పుడు ప్రతిరోజు ఉండే అవకాశం ఉంటుందని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు వివరించారు. ఇతర ఏదైనా వివరాలకు 08462-222002 నంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా పిడిఎస్‌యు నాయకుని ముందస్తు అరెస్టులు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్న సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సోమవారం ఉదయం రాజేశ్వర్ ను తన ఇంటి వద్ద అరెస్ట్ చేసి 4వ టౌన్ కు తరలించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని, అధికారంలోకి వస్తె 7వ గ్యారంటీగా స్వేచ్ఛ ప్రజాస్వామిక హక్కులను కాపాడతానని హామీ ఇచ్చి ప్రశ్నించే గొంతులను అరెస్ట్ చేయటం దుర్మార్గం అన్నారు. విద్యారంగంలో నేడు అనేక సమస్యలు ఉన్నాయని, విద్యార్థుల ఫీజు రియాంబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులు మూడేళ్లుగా 8000 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయని, సీఎం రేవంత్ రెడ్డి నిజామాబాద్ వస్తున్న తరుణంలో జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి పట్టభద్రుల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ప్రజాస్వామిక వాదులు అక్రమ అరెస్టులను ఖండించారు.

## సర్వపూర్ ఇన్స్పైర్ బ్రిడ్జి హైస్కూల్ వై జ్ఞానానిక ప్రదర్శన

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలంలోని సర్వపూర్ గ్రామం లో ఉన్న ఇన్స్పైర్ బ్రిడ్జి హైస్కూల్లో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు వారి యొక్క నైపుణ్యంతో మన హిందూ దేవాలయమైన అయోధ్య రామ మందిరంను వారు తయారు చేసి ప్రదర్శనలో ఉంచడం జరిగింది. ఈ ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా వచ్చిన MEO శ్రీహరి, స్కూల్ ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వర్ గౌడ్, పాఠశాల కరస్పాండెంట్లు వినయ్,సాయికుమార్ ఉపాధ్యాయులు జీవన్ సింగ్,నాగరాజు విద్యార్థులను అభినందించడం జరిగింది.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
25-02-2025
5

# ప్రజా సంక్షేమమే మా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)..

అనేక డిపార్ట్‌మెంట్లలో ఉద్యోగాల భర్తీ చేపట్టాం. ఉద్యోగాలు భర్తీ చేసినట్టయితేనే కాంగ్రెస్‌కు ఓటెయ్యండి. లేకుంటే మిగతా వారికి ఓటు వేయండి' అని కోరారు. భావోద్వేగాలు రెచ్చగొట్టడమే బీజేపీ పని చేసిన పని చెప్పకుండా ప్రజల భావోద్వేగాలు రెచ్చగొట్టి వీధి నాటకాలు ఆడటమే బీజేపీ నాయకుల పని అని సీఎం విమర్శించారు. గుజరాత్ రాష్ట్రంలో 29 శాతం ముస్లింలకు రిజర్వేషన్‌లు అమలు అవుతున్నాయని, బీసీల ఆత్మగౌరవం నిలబెట్టాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. బీసీల పట్ల మోడీకి చిత్తశుద్ధి ఉంటే తాము పెట్టిన బిల్లుకు చట్టబద్ధత కల్పించాలన్నారు. మోడీ మందకృష్ణ మాదిగను కౌగిలించుకుండు.. ముద్దుపెటుకుండు కానీ ఎస్సీ వర్గీకరణ చేయలేదని అన్నారు. 12 ఏండ్లుగా అధికారంలో ఉన్నా.. ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేశామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అమెరికా పారిపోయిన ప్రభాకర్‌రావు ను పట్టుకొస్తే 48 గంటల్లో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును అరెస్టు చేస్తామని సీఎం స్పష్టం చేశారు. కానీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజరు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. హెూం శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజరు.. ప్రభాకర్‌రావును ఇండియాకు రప్పించే అవకాశం ఉన్నా.. బీఆర్‌ఎస్‌తో ఉన్న లోపాయికారి ఒప్పందంతో తీసుకురావడం లేదని అన్నారు. గొర్రెల స్కాం, ఈకార్ రేసులో ఈడీ ఎందుకు కేసు నమోదు చేయడం లేదని, పెద్దమొత్తంలో విదేశాలకు నగదు పంపిన కేటీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. అమెరికా నుంచి పలువురిని బేడీలు వేసి మరీ పంపిస్తున్నారని, మరి ప్రభాకర్‌రావును ఎప్పుడు తీసుకొస్తావని బండి సంజరుని ప్రశ్నించారు. బీజేపీతో ఒప్పందంలో భాగంగానే బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని బరిలో దించలేదన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఢిల్లీలో పరిచయాలు ఉన్నాయని, అయినా నిధులు రాకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. నిధులు వస్తే ఎక్కడ రేవంత్‌రెడ్డికి పేరు వస్తుందోనని అడ్డుకుంటున్నారన్నారు. మెట్రోకు అనుమతి రాకుండా కూడా అడ్డుకుంటున్నారన్నారు. యూపీలో గంగా, ఢిల్లీలో సబర్మతి నదిని ప్రక్షాళన చేస్తున్నారని, మరి హైదరాబాద్‌లోని మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు.

పదేండ్లలో రాని ఉప ఎన్నిక ఇప్పుడెందుకు వస్తది..

బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్న పదేండ్ల కాలంలో రాని ఉప ఎన్నిక ఇప్పుడు ఎందుకు వస్తదని సీఎం ప్రశ్నించారు. గతంలో ఉన్న కోర్టులే ఇప్పుడూ ఉన్నాయని, గతంలో ఉన్నట్టే స్పీకర్ ఇప్పుడూ ఉన్నారని తెలిపారు. అటు మోడీతో ఇటు



కేసీఆర్‌తో కొట్లాడుతున్నానని, తమకు మనోధైర్యం పెరగాలి అంటే అండగా నిలబడాలని కోరారు. నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అన్ని సమస్యలు పరిష్కరించినట్టు చెప్పట్లేదని, కానీ పరిష్కరించే అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్టు తెలిపారు. ఈ నేపథ్యంలోనే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యతగా భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పట్టభద్రులను కోరారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి శ్రీధర్ బాబు, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మికునికి న్యాయం చేసిన రవిసింగ్...

### ఫ్యాబ్రికేషన్ కార్మికుడు ప్రవీణ్ కు రావలసిన వేతనం

### రూ.25,000 ఇప్పించిన రవిసింగ్



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం ఇండస్ట్రీ ఏరియాలో "భాషా ఖాన్ ఫ్యాబ్రికేషన్" లో ప్రవీణ్, అనే కార్మికుడు ఫ్యాబ్రికేషన్ షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ ఓనర్ భాషా ఖాన్ దగ్గర చేసేవారు... కొన్ని అనివార్య కారణాలవల్ల కార్మికుడు ప్రవీణ్ కు రావలసిన వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది. మొత్తం రావాల్సిన వేతనం రూ.25 వేలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ ఓనర్ ఎండి.భాషా ఖాన్ ను ఎంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు ప్రవీణ్, తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్.. హుటాహుటన ఫ్యాబ్రికేషన్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ ఎండి. భాషా ఖాన్‌తో పలుమార్లు చర్చించి కార్మికుడికి మొత్తం రావాల్సిన వేతనం రూ.25 వేలు ఇప్పించడం జరిగింది. ఫ్యాబ్రి కేషన్ కార్మికుడు ప్రవీణ్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన రవిసింగ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

# మాయమాటలు చెప్పి ఇంకెంతకాలం అమాయక ప్రజలను మోసగిస్తావు ఎమ్మెల్యే...?

### ఎమ్మెల్యే కృష్ణా రావుకు కూకట్ పల్లి కాంగ్రెస్ నేతల సూటి ప్రశ్న...

### పచ్చి అబద్ధాలు చెబుతున్న కృష్ణారావుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



మాయమాటలు చెబుతూ కూకట్పల్లి నియోజకవర్గం అమాయక ప్రజలను ఇంకా ఎంతకాలం మోసగిస్తావు, ఇక నీ మోసాలు, ఆటలు సాగనీయకుండా అడుగడుగునా అడ్డుపడుతూ అమాయక ప్రజలను మేల్కొలిపే కార్యక్రమాలను చేపడతామని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యనేతల సమావేశంలో నేతలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్, కూకట్పల్లి మున్సిపల్ కౌన్సిల్ మాజీ వైస్ చైర్మన్ మల్లిగారి లక్ష్మయ్య, మాట్లాడుతూ సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాలానగర్ డివిజన్ కు చెందిన అనేకమంది బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు చెప్పుకుంటున్న కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడని, కేవలం నలుగురు కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రమే బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారని స్పష్టం చేశారు. పుట్టపాక మధు ఇటీవలే చిల్లర దందాలు చేస్తూ, స్థానిక గుడిసె వాసుల వద్ద నుండి పెద్ద మొత్తంలో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నాడని, ఇలాంటి చర్యలు కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు తెస్తాడని ముందుగానే గ్రహించి కాంగ్రెస్ పార్టీ నుండి తొలగించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఆటలు సాగవని తొలగించడంతోనే నలుగురిని వెంటేసుకుని పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేరుతున్నట్లు ప్రకటించుకున్నాడని ఎద్దేవా చేశారు. దీనికి ఎమ్మెల్యే సమర్థించి చిల్లరగాళ్లను సంకనెక్కించుకుని ఓ పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరుతున్నట్లు మీడియాలో ప్రకటించుకోవడం సిగ్గుమాలిన పని ఇంకొకటి లేదని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన వాళ్లకే మళ్ళీ బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు అదే కార్యకర్తలకు మళ్లీమళ్లీ గులాబీ కండువా కప్పిన దౌర్భాగ్య పరిస్థితి ఇంకొకటి ఉండదని వ్యంగ్యంగా విమర్శించారు. ఎమ్మెల్యేకు ఇంతటి దౌర్భాగ్య పరిస్థితిపట్టడం ఆలోచించదగ్గ విషయమని అన్నారు. కార్పొరేటర్లు వెంటేసుకుని బొందలగడ్డలు తిరుగుతున్న ఎమ్మెల్యేకు రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి కార్పొరేటర్లను బొంద పెట్టే పరిస్థితి వస్తుంది కాచుకో అంటూ సవాల్ విసిరారు. నియోజకవర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే అవి సరిపోవట అని తీవ్రంగా ఆగ్రహించారు. అభివృద్ధికి నిధులు కావాలా లేక సరిపోతలేవని సాకు చెప్పడం ఒక్కటే ఎమ్మెల్యే నేర్చుకున్నాడని అన్నారు..

## మండలంలో ఉన్నటువంటి 18 గ్రామాల వాహనాలకు ఉచిత అనుమతి ఇవ్వాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కునూరు



బిక్కనూర్ మండల పరిధిలోని 18 గ్రామాలకు చెందిన ఫోర్ వీల్ , అన్ని రకాలవాహనాలకు ఉచిత అనుమతి ఇవ్వాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, కోరారు. బిక్కనూర్ టోల్ ప్లాజా మేనేజర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. పాత పద్ధతిలోనే వాహనాలకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ విషయము లో మొండి వైఖరి, అవలంబిస్తే ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమము మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుభీమ్ రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు నాయకులు ఉన్నారు.

### ఆల్విన్ కాలనీలో అక్షయ విద్య కమ్యూనిటీ

## లెర్నింగ్, స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ..

### ముఖ్య అతిథులుగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, వెంకటేష్ గౌడ్, కలెక్టర్ గౌతమ్ పోట్రు, జెడ్ సి అపూర్వ చౌహాన్, తదితరులు

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి




ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్‌లో అక్షయ విద్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో , జీహెచ్ఎంసి సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ విద్య కమ్యూనిటీ లెర్నింగ్, స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, యూసీడి అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి, కూకట్పల్లి డీసీ గంగాధర్, బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, బాలానగర్ ఏసీపీ హన్మంత రావు, సీఐ నర్సింహ , కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, తో కలిసి పాల్గొన్న పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగాపిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు జిష్ణు దేవ వర్మ కి స్వాగతం సుస్వాగతం . అక్షయ విద్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో, జీహెచ్ఎంసి సహకారంతో అక్షయ విద్య కమ్యూనిటీ లెర్నింగ్, స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ఎల్లమ్మ బండ ప్రాంతంలో ప్రారంభించుకోవడం చాల సంతోషకరమైన విషయం అని, ఇక్కడి ప్రాంత పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని , ఈ చక్కటి సదావకాశంను సద్వినియోగపర్చుకొని ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.అక్షయ విద్య ఫౌండేషన్ సేవలు అమోఘం, పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపే కాంతి రేఖ అక్షయ విద్య ఫౌండేషన్ వారిని ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. విప్రో, గూగుల్, అలాగే ప్రభుత్వ రంగ సంస్థలైన పోస్టల్ డిపార్ట్మెంట్,డీ.ఎ.స్సీ లో ఉద్యోగాలు సాధించారు. ప్రతిష్టాత్మకమైన ఐఐటీ ఖరగ్పూర్ లాంటి విద్యాసంస్థల్లో సీట్లు సాధించారు. తల్లిదండ్రులు లేని, విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి,వారి ఉన్నత చదువులకి స్కాలర్ షిప్ ను అందించడం. సాంకేతిక విద్యా నైపుణ్యాలు మెరుగుపరచడం కొరకు 200 కు పైగా ల్యాప్ టాప్ లను పంపిణీ చేయడం జరిగినది. చదువులతో పాటు సాంకేతిక, నైపుణ్యలను పెంపొందించుకుంటే విజయం సిద్ధిస్తుంది . ఆకాశమే హద్దుగా ప్రపంచం శాస్త్ర ,సాంకేతిక నైపుణ్యాలు అస్త్రాలతో దూసుకుపోతుంది. డిజిటలీకరణ , యాంత్రీకరణ ,కృత్రిమ మేధా విజృంభనలతో ఉద్యోగ విపణి లో శరవేగంగా మార్పులు వస్తున్నాయి .విద్యార్థులు సృజనాత్మకత ,వినూత్నతకు గుణాత్మకమైన నైపుణ్యాలు జోడిస్తూ నవీన ఉపాధి ,ఉద్యోగ అవకాశాలు పొందాలి.విద్యార్థులు విశాల దృక్పథం ,కుతూహలం ,కొత్త విషయాల పై ఆసక్తి కలిగివుండాలి, మంచి ప్రణళికతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని , చదవలనే తపన కష్టపడే తత్వం ,క్రమశిక్షణ ఉంటె ఎంతటి విజయం అయినా స్వంతం అవుతుంది మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు ,సమాజంకు మంచి పేరు ప్రఖాతులు తీసుకురావాలి అని పిఏసి చైర్మన్ గాంధీ విద్యార్థులకు తెలియచేశారు. అక్షయ విద్య ఫౌండేషన్ వారికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన పేరుతో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది

### ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



హైదరాబాద్ బేగంపేటలోని ఫూలే భవన్ లో సీఎం రేవంత్ రెడ్డి, టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్, ఆధ్వర్యంలో జరిగిన బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,శేరిలింగంపల్లి నియిజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి మెంబర్, వి. జగదీశ్వర్ గౌడ్. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జగదీశ్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. సోనియమ్మా,రాహుల్ గాంధీ అశీసులతో రేవంత్ రెడ్డి, పాలన సాఫీగా సాగుతుందని రాష్ట్ర ప్రభుత్వం మలి విడత కులగణన కూడా వేగవంతం చేసి.. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రేజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన పేరుతో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు,స్థానిక ఎన్నికలలో రేజర్వేషన్లు అమలు చేస్తుందని తెలిపారు.దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలోనే కులగణన జరగడం గమనార్హం. తెలంగాణ ను అదర్శంగా తీసుకొని కేంద్రం సైతం కుల గణన పై ఆలోచించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రంలోని బీసీలందరు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

### కెపిహెచ్‌బి కాలనిలో

## గాలక్సీ లేజర్ సర్జరీ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఇంచార్జి బండి రమేష్, జీవీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి కాలనిలోలోని రోడ్ నెంబర్4లో గాలక్సీ లేజర్ సర్జరీ హాస్పిటల్ ను ప్రారంభించిన కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, ,హాస్పిటల్ యజమాని డాక్టర్ సుభాకర్, సుజిత్ కుమార్ ఆహ్వానం మేరకు బండి రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ,ప్రవీణ్, నళిని కాంత్, శివ చౌదరి, బచ్చు మళ్ళీ, ఫణికుమార్, బాలరాజు, నయీమ్ తదితరులు పాల్గొన్నారు



## బీబీఏ విద్యార్థులకు ప్లేస్మెంట్ అవకాశాలు కల్పించాలి

### జె ఎన్ టి యూ స్టూడెంట్స్ ప్రొడక్షన్ ఫోరమ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు కు వినతి..

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



జెఎన్‌టియూ హెచ్ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ కె వెంకటేశ్వరరావు కు స్టూడెంట్స్ ప్రొడక్షన్ ఫోరమ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్ శివకృష్ణలు మాట్లాడుతూ యూసీఎంహెచ్ విభాగంలో అవసరమైన సౌకర్యాల కొరత విద్యార్థుల విద్యా, వృత్తిపరమైన వృద్ధిని ప్రభావితం చేస్తోందని మా నిరంతర ప్రయత్నాలు ఉన్నప్పటికీ, కొన్ని సమస్యలు పరిష్కారం కాలేదు సరైన ప్లేస్‌మెంట్ మద్దతు లేదు డిపార్ట్‌మెంట్ కు నిర్మాణాత్మక ప్లేస్‌మెంట్ సహాయం లేదు, దీనివల్ల విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను పొందడం కష్టమవుతుంది. ప్లేస్‌మెంట్ కార్యాలయం లేకపోవడం నియామక కార్యకలాపాలను సమన్వయం చేయడానికి ప్రత్యేక ప్లేస్‌మెంట్ కార్యాలయం లేదు, ఇది సంభావ్య యజమానులతో పరస్పర చర్యలకు ఆటంకం కలిగిస్తుంది. రెగ్యులర్ ఫ్యాకల్టీ లేకపోవడం: శాశ్వత ఫ్యాకల్టీ సభ్యులు లేకపోవడం విద్య నాణ్యత, అభ్యాసంలో కొనసాగింపును ప్రభావితం చేస్తుంది. బీబీఏ విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ అవసరం: బీబీఏ విద్యార్థులకు నియమించబడిన హాస్టల్ లేదు, ఇది వసతి సమస్యలు మరియు అసౌకర్యానికి దారితీస్తుంది. ఈ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్లేస్‌మెంట్ సపోర్ట్‌ను మెరుగుపరచడంలో, ప్లేస్‌మెంట్ ఆఫీస్‌ను ఏర్పాటు చేయడంలో, రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించడంలో మరియు బీబీఏ విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్‌ను అందించడం తో యూసీఎంహెచ్ విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ప్రొఫైల్, కాశీనాథ్ రెడ్డి, వర్ధన్, నితిన్, బ్రహ్మం, అరవింద్ కుమార్ , ధనుంజయ్, తనుజ్ ,గగన్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న హైటెన్షన్

(మొదటి పేజీ తరువాయి)..

ప్రభుత్వం రంగంలోకి దించింది. స్లీపర్ డాగ్‌లను సైతం ఇక్కడికి రప్పించామని మంత్రి అన్నారు. లోపల సహాయక చర్యలకు నీళ్లు, మట్టి ఆటంకంగా మారాయి. కార్మికులను రక్షించడానికి ప్రత్యామ్నాయ చర్యలకు సైతం వెనకాడబోమని మంత్రి చెప్పారు. వారు బయటకు సురక్షితంగా రావాలని ప్రార్థిస్తున్నా.. రక్షణ కోసం నాలుగు రోజులుగా ఇక్కడే ఉండి సొరంగంలోకి పోయి పరిస్థితులను పరిశీలిస్తున్నామని వివరించారు. 'ఉత్తరాఖండ్‌లో ఓసారి ఇలాంటి ప్రమాదమే జరిగింది.. 17 రోజుల తర్వాత వాళ్లని సురక్షితంగా బయటికి తీశారు.. ఆ బృందం ఇప్పుడు రెస్క్యూలో పాల్గొంది.. అందుకే వారంతా సురక్షితంగా వస్తారని తమ ఆశ..' అని మంత్రి అన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 25-02-2025




# 101 అడుగుల నాగ కోటేశ్వర విశ్వరూప విగ్రహ ప్రారంభోత్సవం

## సురేంద్రపురి పంచముఖ హనుమదీశ్వర దేవాలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు


- రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం
- కుందా ఫౌండేషన్ సురేంద్రపురి చైర్మన్ కుందా ప్రతిభ చేతుల మీదుగా మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్స్‌ల ప్రధానం
- ఆలయ చైర్మన్ కుందా ప్రతిభ

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



మహాశివరాత్రి వచ్చిందంటే భక్త జనకోటి భక్తితో పరవశమై శివరాత్రి మహిమ గురించి సృష్టి స్థితి లయల్లో అలంకారుడు శివుడు. ఆయన శక్తికి పరిమితులు లేవని శివుడు ఆజ్ఞ లేనిదే చీమనైన కొట్టదంటూ భక్తిపరవశంతో శివనామాన్ని స్మరించుకుంటూ పూజలు నిర్వహిస్తుం టారు. శివుడు సర్వశక్తి సంపన్నుడై లింగా కారంలో ఆవిర్భవించిన రోజున మహాశివ రాత్రి అంటారు. ప్రతి సంవత్సరం బహుళ చతుర్దశి రోజున మహాశివరాత్రి మహోత్సవాలను నిర్వహించుకుంటాము. ఎందుకంటే మాఘమాసం శివుడికి అత్యంత ప్రీతికరమైన మాసం శివరాత్రి ఉపవా సం. రాత్రి నక్షత్ర దర్శనం చేసుకున్న అనంతరం అర్ధరాత్రి లింగోద్భవ కాలంలో అభిశేకాలు, అర్చనలు చేయించి శివుడి కృప కటాక్షులవుతారు భక్తులు. దివ్య వేదాలలో శివుడు రుద్రునిగా, శైవంలో శివునికి పరమాత్మగా, ఆది దేవుడిగా, ఇతర శాసనాలలో అనేక రూపాలలో కలిగి ఉన్న దేవుడిగా భక్తజ నకోటి పూజిస్తారు. బ్రహ్మ విష్ణు శక్తులకు ఉద్భవించడానికి మూల కారకుడు పరమశివుడని వేదాలు వివరి స్తున్నాయని ఆలయ చైర్మన్ శ్రీమతి కుందా ప్రతిభ సోమవారం ఆలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరించారు. మహా శివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని ఆలయ ంలో పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడతాయని ఆమె తెలిపారు. ఉదయం నుండే వివిధ కార్యక్రమాలు నిర్వహించడమే గాక సాయంత్రం మూడు గంటలకు భవనా లయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతాయని ఆమె వివరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట, భువనగిరి, ఆలేరు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసిస్తున్న ప్రథమ ద్వితీయ సంవత్సర పరీక్షాలలో మెరిట్ సాధించిన విద్యార్థులకు ప్రతి విద్యార్థికి 10,000 చొప్పున స్కాలర్షిప్ నగదు రూపంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా అందజేయడం జరుగుతుం దని తెలిపారు. తదనంతరం 101 అడుగుల నాగ కోటేశ్వర విశ్వరూప విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక రాత్రి 7:30 గంటలకు అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రాంగణంలో నిర్వహించబడు తుందని శ్రీమతి కుందా ప్రతిభ వివరించారు. శివరాత్రి మహోత్సవం సందర్భంగా సురేంద్రపురి ఆలయానికి వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో ఆలయ మేనేజర్ లు ఏ నర సింహారావు, కె రమేష్ లో పాల్గొన్నారు.

హర
హర మహాదేవ శంభో
శంకర.. దుఃఖ హర.. భయ హర..
దారిద్ర హర.. అనారోగ్యహర.. ఐశ్వర్య కర...
ఆనందకర అంటూ ప్రపంచవ్యాప్తంగా శివుని
భక్తులు మహాశివరాత్రి మహోత్సవాలను
నిర్వహించుకునేందుకు హరహర
నామ స్మరణతో దేవాలయాలు
మారుమోగలునున్నాయి..



## మానుకోటను జిల్లా చేసిన ఘనచరిత్ర కేసిఆర్ దే



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మానుకోటను జిల్లా చేసిన ఘనత,అభివృద్ధికి బాటలు వేసిన ఘనచరిత్ర కేసిఆర్ దేనని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం జిల్లాలోని పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పాలిటిక్స్ తప్ప పరిపాలన మీద రేవంత్ రెడ్డి కి దృష్టి లేదని మిర్చి రైతులు కన్నీరు పెడుతుంటే ముఖ్యమంత్రి కి సోయి లేదని అన్నారు.రేవంత్ రెడ్డి నీ జిల్లాలో టన్నెల్ లో కార్మికులు చిక్కుకుంటే వెల్లే సోయిలేదా ఎమ్మెల్సీ ఓట్లు అడగడానికి పోవడం ముఖ్యమా కార్మికుల ప్రాణాలు ముఖ్యమా అని విమర్శించారు. మన రాష్ట్రంలో పాలన ప్రస్తుతం పిపిపి మోడ్ లో నడుస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైకు అందుకోగానే కేసిఆర్ ను తిట్టడం తప్పా నువ్వు ఏడాదిన్నరగా చేస్తుంది ఏమిటి అన్నారు. మిర్చి రైతులకు డిల్లీ వెల్లి లొల్లి చేసి రూ.25వేలు మద్దతు ధర తీసుకురావాలని అన్నారు. దస్ పర్సెంట్ సర్కార్ అని మీ ప్రభుత్వం గురించి బహిరంగంగా ప్రజలు అంటున్నారు. వినిపించడం లేదా రేవంత్ రెడ్డి రుణమాఫీ ఏది, ఆడబిడ్డలకు రూ.2500/- ఏవి, పించన్ ఎప్పుడు పెంచుతారు, ఇంకా ఎన్నాళ్ళు బోగస్ ముచ్చట్లు చెపుతారని విమర్శించారు. రేవంత్ రెడ్డి పాపాల చిట్టా చెపుతే ఒకరోజంతా చెప్పిన ఒడిసేది కాదు అని అన్నారు. అంతకుముందు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం, దంతాలపల్లి మండలం, రామానుజపురం గ్రామంలో ఎమ్మెల్సీ కవిత సౌజన్యంతో ఏర్పాటు చేసిన కేసీఆర్ ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్ ను స్వయంగా ప్రారంభించినారు. ఎమ్మెల్సీ కవిత వెంట మాజీ మంత్రి శాసనమండలి బి.ఆర్.ఎస్ పార్టీ విప్ సత్యవతి రాథోడ్, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యా నాయక్, శంకర్ నాయక్, జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్ రావ్, జడ్పీ మాజీ చైర్మన్ కుమారి అంగోతు బిందు ,బి ఆర్ ఎస్ నాయకులు యాళ్ల మురళీధర్ రెడ్డి, డి ఎస్ రవిచంద్ర, ఊకంటి యాకుబ్ రెడ్డి,మార్నేని రఘు, మన్యు ప్యాట్నీ, బోడ శీను నాయక్ , ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, ముత్యం వెంకన్న గౌడ్, మార్నేని వెంకన్న, బొమ్మకంటి వెంకట్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## కేసులను నిర్వీర్యం చేస్తున్న రేవంత్ : కిషన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)..

తెలంగాణ ప్రభుత్వానికి దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ కేసుతో పాటు, ఈ ఫార్ములా, కాళేశ్వరం కేసులను సీబీఐకీ అప్పగించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి స వాల్ విసిరారు. ఫోన్ ట్యాపింగ్ కేసును రాష్ట్ర ప్రభుత్వం ని ర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్ర చారంలో భాగంగా రేవంత్ రెడ్డి నిజామాబాద్ బహిరంగ సభలో బీజేపీపై సంచలన ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యా పింగ్, గొర్రెల స్కీమ్ కుంభకోణం, ఈ ఫార్ములా రేస్ కే సుల్లో బీఆర్ఎస్ నేతలు కెసిఆర్, కెటిఆర్‌లను అరెస్ట్ చేయకుండా, బీజేపీతో ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు.

## ఆల్విన్ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ సందర్శించారు. సోమవారం పాఠశాలలో ని ఏ1వన్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ల్యాబ్ ను జిల్లా విద్యాధికారి విజయ కుమారితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. సిలబస్ వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థులకు చదువు గొప్పతనం వివరించి,వారిలో ఆత్మస్థైర్యం నింపారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధా పద్మజ, పిఎస్ హెడ్మాస్టర్ అనుసూయ, ఏ ఎం ఓ రవీందర్ రాజు, ఏఏపిసి స్కూల్ చైర్మన్ దుర్గాభవాని, ఉపాధ్యాయులు మోహన్‌రావు, సీతాలక్ష్మి,సిద్దయ్య, విటల్ గౌడ్, శ్రీనివాస్, కిరణ్మయి, విజయలక్ష్మి,సుధారాణి,గోవిందు,గౌడుగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

25 సాయంత్రం నాలుగు గంటల నుండి 27 సాయంత్రం 4గంటల వరకు డ్రై డేలు

రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు హెచ్చరిక

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



ఈనెల 27న జరుగునున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ భువనగిరి జోన్ పరిధిలో తేదీ 25 సాయంత్రం నాలుగు గంటల నుండి 27వ సాయంత్రం నాలుగు గంటల వరకు మద్యం షాపులు, రెస్టారెంట్లు, హోటళ్ళు, క్లబ్బులు మరియు ఇతర అన్ని రకాల మద్యం అమ్మకాలను నిలిపివేస్తూ తెలంగాణ ఎక్సైజ్ చట్టం-1968, సెక్షన్ 20, ప్రకారం రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. డ్రై డేలిలు గా ప్రకటించిన తేదీలలో ప్రభుత్వ మద్యం అమ్మకాలను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఆదేశాలు అమలులో ఉంటాయని కమిషనర్ సుధీర్ బాబు వివరించారు. ఈ రెండు రోజులలో సాధారణ మద్యం షాపులతో పాటు ఇతర రకాల మద్యం అమ్మకాలకు లైసెన్సులు పొందిన వారు కూడా ఎటువంటి అమ్మకాలు లేదా సర్వ్ చేయడం జరపకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇట్టి నిబంధనలను అతిక్రమించి మద్యం అమ్మకాలు జరిపే వారి మీద చట్టపర మైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లే అవకాశం ఉండడం వల్ల ఎటువంటి మద్యం అమ్మకాలూ జరగకుండా అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వివరించారు.

## పేదల భూమిపై పెద్దల కన్ను...


కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితుడు గణేష్

కొంతమంది రాజకీయ నాయకులు మా భూమిని కబ్జా చేయాలనీ చూస్తుండ్రు...

మనవడినైన నాకు ఆ భూమిపై పూర్తి హక్కులు వర్తిస్తాయని 2012 సం"లో రిజిస్ట్రేషన్ వీలునామా

వరంగల్,24ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:





తన తాత వీలునామాగ తనకు రాసి ఇచ్చిన భూమిని కొందరు రాజకీయ నాయకులు పలుకుబడి తో తప్పుడు పత్రాలు సృష్టించి, తన తాత తదనంతరం తనకు రావలసిన భూమిని కబ్జా చేశారని బాధితుడు ధర్మపురి గణేష్ వరంగల్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే.... వరంగల్ జిల్లా గీసుగొండ మండలం, గీసుగొండ రెవెన్యూ శివారు పరిధిలోని 756/ఏ లో గల 38 గంటల వ్యవసాయ భూమి తన తాత ధర్మపురి నర్సయ్య పేరుపై ఉండేదని అందులో వ్యవ సాయం కూడా చేసే వారని నా వయస్సు 11 సంవత్సరాలు ఉన్నప్పుడు 2012 సంవత్సరం లో రిజిస్ట్రేషన్ వీలునామా ద్వారా తన తదనంతరం తన మనవడినైన నాకు ఆ భూమిపై పూర్తి హక్కులు వర్తిస్తాయని రిజిస్ట్రేషన్ వీలునామా ద్వార తెలపడం జరిగింది. 2019లో మా తాత అయిన ధర్మపురి నర్సయ్య చనిపోగా వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి పక్కనే మా భూమి ఉండడంతో కొంతమంది పలుకుబడి కలిగిన రాజకీయ నాయకులు, కొంతమంది మా కుటుంబ సభ్యుల తో కుమ్మక్కై రెవెన్యూ అధికారుల అండ దండలతో మా భూమిని కబ్జా చేస్తున్నారని మా తాత వీలునామా ద్వారా నాకు సంక్రమిం చాల్సిన ఆ భూమిని నా పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలని గతంలో పలుమార్లు రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ తప్పుడు పత్రాలు సృష్టించి విలువైన భూమిని కజేయాలని చూస్తున్న కబ్జాదారులపై వారికి సహకరిస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయగలరని బాధితుడు గణేష్ కలెక్టర్ ఫిర్యాదు చేశారు.

## ముందస్తు అడ్మిషన్లు, అధిక ఫీజులు తీసుకుంటున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

వరంగల్,24ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తుగా అడ్మిషన్లు, అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆలువా నరేష్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వరంగల్, హన్మకొండ డీఈవో ఆఫీసు ల ముందు పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వరంగల్ డిఈఓ ఎం.జ్ఞానేశ్వర్, హన్మకొండ డిఇఓ ఆఫీసులో సూపరింటెండెంట్ కు ప్రతినిధి బృందంగా సమర్పించారు. ఈ సందర్భంగా బి.నరసింహారావు, అలువాల నరేష్ లు మాట్లాడుతూ....జిల్లాలోని కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యాపార దృక్పథమే ధ్యేయంగా ప్రభుత్వా నిబంధనలను ఉల్లంఘించి ముందస్తు అడ్మిషన్లు, అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడుతుంటే సంబంధిత అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం వాటిని అరికట్టకుండ ఉండటంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు...?. కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ఒక స్కూల్ పేరిట పర్మిషన్ తీసుకొని, అదనపు బ్రాంచీలు, అదనపు సెక్షన్లను ఏర్పాటు చేసుకొని, వాటికి టెక్నో, ఈ-టెక్నో, మెడిసిన్, ఐఐటి ఫౌండేషన్ అంటూ తోక పేర్లు పెట్టుకొని విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం అరికట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకులు కావ్య, జిల్లా నాయకులు వినయ్, అజహారుద్దీన్, గణేష్, ప్రదీప్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కి ఉపాధ్యాయులే మార్గదర్శకులు..

- అరబిందో హై స్కూల్ లో ఘనంగా స్మార్ట్ లివింగ్ కార్యక్రమం
- అధికసంఖ్యలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు
- తల్లిదండ్రులకు పాదపూజ చేసిన విద్యార్థులు

వర్ధన్నపేట,24ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:




వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అరంభిందో (శ్రీ చైతన్య) హై స్కూల్ లో 6వ, 8వ తరగతి విద్యార్థుల వార్షిక సంవత్సరాన్ని పురస్కరించుకొని స్కూల్ యాజమాన్యం సోమవారం మధ్యాహ్నం స్కూల్ సెమినార్ హాల్ లో స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా ఫ్యామిలీ బ్లూమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ చేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తల్లిదండ్రులు మాట్లాడుతూ ఉపాద్యాయులు పిల్లలకు విద్య జ్ఞానాన్ని అందిస్తూ, విద్యతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ, వ్యాయామాన్ని, క్రీడలలో విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తున్న స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అందుకే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కి ఉపాధ్యాయులే మార్గదర్శకులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్ సింగ్, ఏజీఎమ్ పద్మాకర్, జెఏ కో ఆర్డినేటర్ శివ కోటేశ్వర్ రావు, అకాడమిక్ డీన్ వీరన్న, ప్రైమరీ ఇంచార్జ్ కల్యాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లిని కలిసిన బిఆర్ఎస్ వర్ధన్నపేట పట్టణ నూతన కమిటీ

వర్ధన్నపేట,24ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:



నూతనంగా ఎన్నికైన వర్ధన్నపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ కమిటీ సభ్యులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కలిశారు. ఇటీవల వర్ధన్నపేట పట్టణ కమిటీని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సోమవారం దయాకర్ రావును మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమార స్వామి, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ దేవస్థానం చైర్మన్ సిలువేరు కుమారస్వామి యాదవ్, సీనియర్ నాయకులు తుమ్మల యాకయ్య, మాజీ కౌన్సిలర్ బానోతు అనిత శ్రీను, నాయకులు పిట్టల రాజు, నూతన కమిటీ పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్, ఉపాధ్యక్షులు భూక్య రామన్న, కందుగుల నరసయ్య, కోశాధికారి ఎండి సోహెల్, యూత్ అధ్యక్షులు తిరుపతి సురేష్, మాజీ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, భూక్య గోర, ఎండీ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.